క్లుప్తంగా

వాహనాల తనిఖీ



చిల్లెపల్లి వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

నేరేడుచర్ల : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం మండలంలోని చిల్లేపల్లి చెక్ పోస్టు వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనర్సయ్య, పోలీసులు వెంకటేష్, నర్సింహారావు, అనిల్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

రేపు బూరుగడ్డ ఆలయంలో బహిరంగ వేలం

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల ఆదివరాహ వేణుగోపాల శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఏడాది పాటు కొబ్బరికాయలు, పూజా సామగ్రి అమ్ముకొనుటకు, స్వామివారికి భక్తులు సమర్పించే వస్త్రాలు సేకరించుకొనుటకు, కొబ్బరిచిప్పలు సేకరించుకొనుటకు ఈనెల 30 బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ గుండు సైదులు, ఈఓ ఎంపి లక్ష్మణ్‌రావు తెలిపారు. గురువారం వారు స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ఆసక్తి గల వారు రూ.3 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని మల్లన్ననగర్, కొత్తబస్టాండ్ ఏరియాలో ఎల్‌టీ విద్యుత్ తీగలు లాగేందుకు శుక్రవారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రాంప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నేరేడుచర్ల : మండలంలోని ముకుందాపురం సబ్ స్టేషన్ పరిధిలో గల కల్లూరు 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు గాను శుక్రవారం ఉదయం 8:30 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత



పట్టుబడ్డ పీడీఎస్ బియ్యం, వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

పాలకవీడు : అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పాలకవీడు పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఎస్సై లక్ష్మీనర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం.. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వాహనాల తనిఖీలు చేపడుతుండగా మండలంలోని శూన్యపహాడ్ వద్ద ట్రాక్టర్‌లో తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. మండలంలోని మహంకాళిగూడెం గ్రామానికి చెందిన ఓ మహిళ పీడీఎస్ బియ్యాన్ని లబ్ధిదారుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలోని ఓ మధ్య దళారీకి అమ్ముతున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఈమేరకు బియ్యం తరలిస్తున్న వాహనాన్ని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయం



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎంఈఓ సైదానాయక్, సభ్యులు

హుజూర్‌నగర్ : పాలిటెక్నిక్, టీఎస్‌ఆర్‌జేసీ ప్రవేశ పరీక్షలకు విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయమని ఎంఈఓ సైదానాయక్ అన్నారు. కోదాడలోని ఎంఎస్ కాలేజీలో అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఉచిత శిక్షణ కరపత్రాన్ని గురువారం హుజూర్‌నగర్‌లోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జయవాణి దేవి, సమితి ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్‌రావు, సభ్యులు ఎస్.సైదులు, కె.సునిల్ కుమార్, ఎస్.దేవుడు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, ప్రసాద్, దీనారాణి, అరుణ, శేషగిరి, అస్మా ముబిన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి

నడిగూడెం : మండలంలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వల్లాపురం గ్రామానికి చెందిన పలువురు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీలోకి చేరికలు పెరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మునగాల మండల అధ్యక్షుడు భద్రం రాజు కృష్ణప్రసాద్, తోకల మల్సూర్, పల్లా ఉదయ్‌కుమార్, లతీఫ్, శోభారాణి, పాపయ్య, మేకల నాగరాజు పాల్గొన్నారు.

ఒక్కరే సిబ్బంది.. వైద్యానికి ఇబ్బంది

బేతవోలు ఉప పశువైద్యశాలలో సిబ్బంది కొరత

- డాక్టర్ కూడా లేని వైనం
- ఇబ్బందులు పడుతున్న పశుపోషకులు
- సబ్‌సెంటర్‌ను పశువైద్యశాలగా మార్చాలని వేడుకోలు



బేతవోలులోని ఉప పశువైద్యశాల

చిలుకూరు : మండలంలో మేజర్ గ్రామమైన బేతవోలులో గల ఉప పశువైద్యశాలలో కేవలం ఒక్కరే పశువైద్య సిబ్బంది ఉన్నారు. దీంతో పశువైద్యానికి పశుపోషకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఉప పశువైద్యశాల మండల కేంద్రంలోని పశువైద్యశాల పరిధిలోకి వస్తుంది. ఈ ఉప కేంద్రం పరిధిలో బేతవోలు గ్రామంతో పాటు చెన్నారిగూడెం, ఆచార్యుల గూడెం, జెర్రిపోతులగూడెం, పోలేనిగూడెం, కొమ్ముబండతండా, సీతారాంతండా గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల పరిధిలో రైతులకు సుమారుగా 8 వేలకు పైగా పశువులు, 7 వేలకు పైగా గొర్రెలు, మేకలు ఉంటాయి. వాటికి ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చిన చికిత్స నిమిత్తం ఈ ఉప పశువైద్యశాలకు తీసుకురావాల్సి ఉంటుంది. అయితే ఈ ఉప పశువైద్యశాల పరిధిలో చికిత్స చేసేందుకు కేవలం ఒక్కరే పశువైద్య సిబ్బంది ఉండడంతో పశువులకు సక్రమంగా చికిత్స అందడం లేదు. అతను అనివార్య కారణాల వల్ల రాలేకపోయిన లేదా పశువులకు అనారోగ్య సమస్యలకు చికిత్స నిమిత్తం గాని, టీకాలు వేసేందుకు వేరే గ్రామం వెళ్లిన కనీసం వైద్యశాలకు వచ్చే రైతులకు జవాబు ఇచ్చేందుకు కూడా సిబ్బంది ఉండరు.

వైద్యం అందక అవస్థలు..

బేతవోలు ఉప పశువైద్యశాల పరిధిలో ఒక డాక్టర్, కనీసం మూడు నుంచి ఐదుగురు సిబ్బంది ఉంటేనే వైద్యం అందించడం సాధ్యమవుతుంది. ఎందుకంటే బేతవోలు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో పశువులు, జీవాలు ఎక్కువగా ఉంటాయి. అంతే కాకుండా వేసవిలో వేరే ప్రాంతాల నుంచి కూడా సన్న జీవాలు ఈ ప్రాంతానికి వస్తాయి. దీంతో మూగజీవాలు అనారోగ్యం బారిన పడినప్పుడు చికిత్స కోసం నానా అవస్థలు పడాల్సి వస్తోందని పశు పోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున తక్షణమే ఈ ఉప పశువైద్యశాలకు ఒక డాక్టర్‌ను నియమించి సిబ్బందిని పెంచి పశువులకు వైద్యం సక్రమంగా అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం



బేతవోలు ఉప పశువైద్యశాల పరిధిలో ఒక్కరే సిబ్బంది ఉన్నారు. దీంతో పశువులకు, సన్న జీవాలకు సక్రమంగా వైద్యం అందని మాట వాస్తవమే. ఆయా గ్రామాల పరిధిలో సుమారుగా 15 వేల పశువులు, సన్న జీవాలు ఉంటాయి. ఉప పశువైద్యశాలను పశువైద్యశాలగా మార్చాల్సిన అవసరం ఉంది. అక్కడ ఒక రెగ్యులర్ డాక్టర్, సిబ్బందిని పెంచాలి. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

– వీరారెడ్డి, చిలుకూరు మండల పశువైద్యాధికారి

బార్ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణస్వీకారం



హుజూర్‌నగర్ : నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న న్యాయవాదులు



కోదాడఅర్బన్: ఎస్‌ఆర్‌కెమూర్తి, రామిరెడ్డిలను సత్కరిస్తున్న న్యాయవాదులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం కోర్టు ప్రాంగణంలో ప్రమాణస్వీకారం చేశారు. ముందుగా ఎన్నికల అధికారులు ఎంఎస్ రాఘవరావు, వి.అంజయ్యలు నూతన కార్యవర్గానికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం ప్రొటెం స్పీకర్‌గా సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఆయన నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. అధ్యక్షుడు సాముల రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య, సంయుక్త కార్యదర్శులు భూక్యా నాగేష్ రాథోడ్, కానూరు ప్రదీప్తి, గ్రంథాలయ కార్యదర్శి చిత్రం విశ్వనాథం, క్రీడల, సాంస్కృతిక కార్యదర్శి గుగులోతు వెంకటేష్‌నాయక్, కార్యవర్గ సభ్యులు ఉదారి యాదగిరి, కమతం నాగార్జున, షేక్ సైదా హుస్సేన్, నాగేందర్‌నాయక్, గొట్టే ప్రశాంత్, తండు హరికృష్ణ, రామినేని వెంకటేష్‌తో పదవి స్వీకారప్రమాణం చేయించారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్షుడిగా ఎస్‌ఆర్‌కెమూర్తి

కోదాడఅర్బన్ : కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది శ్రీనివాసుల రాధాకృష్ణమూర్తి (ఎస్‌ఆర్‌కెమూర్తి) ఎన్నికయ్యారు. గురువారం కోదాడ బార్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో నాళం రాజన్నపై ఎస్‌ఆర్‌కెమూర్తి 59 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మొత్తం 106 ఓట్లకు గాను ఒక ఓటు చెల్లకపోవడంతో మిగిలిన 105 ఓట్లలో రాధాకృష్ణమూర్తికి 82 ఓట్లు రాగా ఆయన ప్రత్యర్థి రాజన్నకు 23 ఓట్లు వచ్చాయని, అదే విధంగా క్రీడ కార్యదర్శిగా పోలూరి హేమలత 18 ఓట్ల మెజార్టీతో, 1వ కార్యవర్గ సభ్యుడిగా దొడ్డ శ్రీధర్ 8 ఓట్ల మెజార్టీతో విజయం సాధించినట్లు ప్రధాన ఎన్నికల అధికారి వి.రంగారావు, ఉప ఎన్నికల అధికారి షేక్ జానీపాషా, సహాయ ఎన్నికల అధికారి ఆవుల మల్లికార్జున్‌రావు తెలిపారు. కాగా, ఉపాధ్యక్షుడిగా గట్ల నర్సింహారావు, ప్రధాన కార్యదర్శిగా చింతకుంట్ల రామిరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా సరికొండ హనుమంతరాజు, కోశాధికారిగా కోడూరు వెంకటేశ్వరరావు, గ్రంథాలయం కార్యదర్శిగా మందా వెంకటేశ్వర్లు, మహిళా ప్రతినిధిగా ఓరుగంటి ధనలక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా సామా నవీన్‌కుమార్, షేక్ నాగుల్‌పాషాలు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

కొనసాగుతున్న వేములూరు రిజర్వాయర్ పూడికతీత సర్వే



సర్వేను పరిశీలిస్తున్న డీఈఈ భిక్షం

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్ల వద్ద గల వేములూరు రిజర్వాయర్‌లో పూడికతీత సర్వే పనులు గురువారం రెండవరోజు కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా ఇరిగేషన్ డీఈఈ జి.భిక్షం సర్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్ది రోజుల్లో సర్వే పనులను పూర్తిచేసి ఉన్నతాధికారుల సూచనతో పూడికతీత పనులను ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్, బండి వెంకటరెడ్డి, ఇరిగేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వరల్డ్ డెఫ్ చెస్ చాంపియన్‌షిప్‌కు కోదాడ క్రీడాకారుడు ఎంపిక



అండర్- 18 విభాగంలో తృతీయ స్థానంలో నిలిచి అవార్డు అందుకుంటున్న అమర్‌నాథ్

కోదాడఅర్బన్ : సెర్బియాలో జూన్ 25 నుంచి జూలై 6 వరకు జరిగే 18వ (ఐసీసీడీ) వరల్డ్ డెఫ్ ఇండివిడ్యువల్ చెస్ చాంపియన్ షిప్‌కు కోదాడకు చెందిన కోళ్లపూడి అమర్‌నాథ్ ఎంపికయ్యాడు. మార్చి 18 నుంచి 22 వరకు పాట్నాలో అండర్ - 18 విభాగంలో జరిగిన 24వ జాతీయ చెస్ చాంపియన్ షిప్ ఆఫ్ ద డెఫ్‌లో తృతీయ స్థానంలో నిలిచి వరల్డ్ చెస్ ఛాంపియన్ షిప్‌కు ఎంపికయ్యాడని అమర్‌నాథ్ కోచ్ కొండా నర్సింహారావు, తల్లి కె.స్వర్ణ తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



రాయినిగూడెంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, పారా మిలటరీ బలగాలు

గరిడేపల్లి : పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ జి.చరమందరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని రాయినిగూడెం, వెలిదండ, కొత్తగూడెం, పొనుగోడు గ్రామాల్లో పోలీసులు పారా మిలటరీ బలగాలతో కలిసి కవాతు నిర్వహించి ఓటర్లను చైతన్య పరిచారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసి మంచి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు ఈటె సైదులు, నరేష్, పారా మిలటరీ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఫుట్‌పాత్‌ను ఆక్రమిస్తే చర్యలు తప్పవు



బస్టాండ్ ఎదుట ఫుట్‌పాత్‌పై దుకాణాన్ని తొలగిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, సిబ్బంది

కోదాడరూరల్ : వీధి వ్యాపారులు ఫుట్ పాత్‌ను ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ హెచ్చరించారు. కోదాడ పట్టణంలో పలు చోట్ల ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన దుకాణాలను గురువారం పోలీస్ సిబ్బందితో కలిసి ఆయన తొలగించి మాట్లాడారు. వీధి వ్యాపారులు తమ జీవనం సాగేందుకు దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని కానీ ఫుట్‌పాత్‌లను, రోడ్డును ఆక్రమించొద్దని అన్నారు. ఫుట్‌పాత్‌ను అక్రమిస్తే పాదచారులు రోడ్డుపై నడవాల్సి వస్తుందని దీంతో ప్రమాదాలు చోటు చేసుకుంటాయని, ట్రాఫిక్‌కు కూడా అంతరాయం కలుగుతుందని అన్నారు. ఆయన వెంట ఏఎస్ఐ కొంగర వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ ఖయ్యూం, సిబ్బంది ఉన్నారు.

రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న మహేష్‌గౌడ్

గరిడేపల్లి : రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే యూత్ కాంగ్రెస్ లక్ష్యమని యూత్ కాంగ్రెస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ భారీ మెజార్టీ సాధించడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో బచ్చలకూరి కృష్ణప్రసాద్, బత్తిని రాంబాబుగౌడ్, గుండు అశోక్, నరేష్, సుధాకర్, శ్రీను, గిరి, బాజీ, అశోక్, సాయి, వెంకట్, నర్సింహారావు, సతీష్, దిలీప్, రామకృష్ణ, బుచ్చిబాబు, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్ష కేంద్రాల తనిఖీ



మునగాలలో పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జెడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష



మఠంపల్లి : విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ జానకిరాములు

మునగాల : మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను గురువారం మండల ప్రత్యేక అధికారి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ శిరీష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షలు జరుగుతున్న తీరును ఆమె సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ వి.ఆంజనేయులు, మండల విద్యాధికారి ఎండి.సలీమ్‌షరీఫ్, జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం దండు సీతారామరాజు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

మఠంపల్లి : మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎంపీడీఓ ఎం.జానకిరాములు తెలిపారు. గురువారం మఠంపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకులంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి విద్యార్థులకు తనిఖీ చేసి మాట్లాడారు. ఆయన వెంట ఇన్విజిలేటర్ మైసయ్యగౌడ్, సీఓ రాంబాబు తదితరులు ఉన్నారు.

అక్రమ కట్టడాన్ని కూల్చివేయాలని వినతి

సూర్యాపేట : భక్తులకు, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న అక్రమ కట్టడాన్ని కూల్చివేయాలని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్తలు, భక్తులు గురువారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. విద్యానగర్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం సమీపంలో చంద్రారెడ్డి అనే వ్యక్తి 50ఫీట్ల ప్రభుత్వ రోడ్డును ఆక్రమించాడని తెలిపారు. అంతేకాకుండా ఆ భూమిలో రేకుల షెడ్డు నిర్మించాడని, దీంతో దేవాలయానికి వెళ్లే భక్తులకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. వినపత్రం అందజేసిన వారిలో ధర్మకర్తలు, భక్తులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మఠంపల్లి : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త నందిపాటి వెంకటేశ్వర్లు (చిరంజీవి) అనారోగ్యానికి గురై ఆర్థికలేమితో ఇబ్బందులు పడుతున్నాడు. దీంతో గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ కర్నె రమణవెంకటేశ్వర్లు, వల్లపుదాసు మహేష్‌గౌడ్‌లు బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందిపాటి చంద్రయ్య, కస్తాల గోపయ్య, ఎర్రమల్ల కాశి, వల్లపుదాస్ జోసుగౌడ్ తదితరులు ఉన్నారు.

తాగునీటికి ఇబ్బందులు రానీయొద్దు

- కలెక్టర్ వెంకటరావు



నేరేడుచర్లలో వాటర్ ట్యాంకు వద్ద నీటి సరఫరాను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటరావు

నేరేడుచర్ల: నేరేడుచర్ల మున్సిపాలిటీ, గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటరావు సూచించారు. గురువారం నేరేడుచర్లలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఉన్న వాటర్ ట్యాంకు ద్వారా సరఫరా అవుతున్న నీటిని పరిశీలించారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో నూతనంగా బోర్లు వేసి నీటి సరఫరా చేయాలన్నారు. అవకాశం ఉన్న చోట రైతుల బోర్లను లీజుకు తీసుకోవాలని, ట్యాంకర్లను లీజుకు తీసుకొని నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మిషనర్ భగీరథ డీఈ వెంకట్‌రెడ్డి, కమిషనర్ అశోక్‌రెడ్డి, ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి, ఎంపీఓ విజయకుమారి, ఏఈలు మహేష్, స్వాతి, ఆర్ఐ నర్సయ్య తదితరులు ఉన్నారు.

మండల అభివృద్ధికి కృషి చేస్తాం



మాట్లాడుతున్న ఎంపీపీ పెండెం సుజాత

గరిడేపల్లి : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. తాగునీటి ఎద్దడి నివారణకు మండలంలోని అన్ని గ్రామాల్లో బోర్లు వేయిస్తామన్నారు. మంత్రి సహకారంతో మండలంలో రోడ్ల నిర్మాణానికి రూ. 26.8 కోట్లు, మండల వ్యాప్తంగా తాగునీటి అవసరాల కోసం రూ. 89.26 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. కాగా, గ్రామ పంచాయతీల్లో నిధులు లేమితో సిబ్బందికి ఆరు నెలల నుంచి వేతనాలు ఇవ్వలేకపోతున్నారని పలువురు పాలకులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. చెరువులు ఎండిపోవటంతో ఆక్రమణకు గురవుతున్నాయని, సంబంధిత అధికారులు కబ్జాలపై చర్యలు తీసుకోవాలని రాయినిగూడెం ఎంపీటీసీ బాల్దూరి సందీప్ సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు రేషన్‌కార్డు తప్పనిసరి చేయటంతో అర్హులైన అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని, రేషన్‌కార్డులు లేకపోవడంతో అర్హులకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం పది ఏళ్ల నుంచి కొత్త రేషన్‌కార్డులు ఇవ్వలేదని, అప్పుడు అడగకుండా కేవలం నాలుగు నెలలు కూడా కాకముందే ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదని కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు వాగ్వాదానికి దిగారు. దీంతో రేషన్‌కార్డుల విషయంపై సభ్యుల మధ్య వాగ్వాదం జరగటంతో ఎజెండాలో లేని విషయాలపై చర్చ తగదని ఎంపీడీఓ చెప్పడంతో వివాదం సర్దుమనిగింది. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలావెంకటరమణారెడ్డి, ఎంపీడీఓ వనజ, రాయినిగూడెం పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా రైతులకు రుణాలు



నడిగూడెం : సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ రామారావు



చిలుకూరు : బేతవోలు పీఏసీఎస్‌లో మాట్లాడుతున్న చైర్మన్ బాషం సైదులు



కోదాడరూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

నడిగూడెం : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు నడిగూడెం సంఘం చైర్మన్ కొల్లు రామారావు అన్నారు. గురువారం మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన ఆ సంఘం మహాజన సభలో ఆయన మాట్లాడారు. పార్టీలకతీతంగా అర్హులైన రైతులందరికీ రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం సీఈఓ యలమందరావు సంఘం కార్యకలాపాలు, దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు, సంఘం లాభ, నష్టాలపై నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ గుండెపూరి రాములు, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

రైతుల సహకారంతో సంఘం అభివృద్ధి

చిలుకూరు : రైతుల సహకారంతో పీఏసీఎస్ అభివృద్ధి చెందుతుందని చైర్మన్ అలసకాని జనార్దన్ అన్నారు. గురువారం చిలుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సహకార సంఘం అందజేసే దీర్ఘకాలిక రుణాలను రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం సీఈఓ చిలువేరు లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని పీఏసీఎస్ చైర్మన్ బాషం సైదులు అన్నారు. గురువారం మండలంలోని బేతవోలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం సీఈఓ పాషా, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం

కోదాడరూరల్ : వచ్చే నెల ఒకటవ తేదీ నుంచి కోదాడ పీఏసీఎస్ పరిధిలోని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని సంఘం చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుడిబండలో నిర్వహించిన కోదాడ పీఏసీఎస్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గుడిబండలో నూతన ఎరువుల గోడౌన్ నిర్మాణానికి బాలాజీ నగర్‌లో స్థలం సేకరణ, గోడౌన్‌తో నిర్మాణం, తదితర అంశాలపై తీర్మానం చేశారు. కార్యక్రమంలో సీఈఓ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, డైరెక్టర్‌లు పార్వతి, వెంకటేశ్వర్లు, గోబ్రా, కమతం వెంకటయ్య, శ్రీనివాసరావు, చంద్రమౌళి, సీతారామయ్య, ప్రభాకర్‌రావు, కాసాని రమాదేవి, బాబు రైతులు వరప్రసాద్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కోదండరాంరెడ్డి, అలివేలుమంగమ్మ ఉన్నారు.

ఘనంగా రిటైర్డు ఉద్యోగుల జన్మదిన వేడుకలు



విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న సంఘం నాయకులు

కోదాడఅర్బన్ : కోదాడలోని పెన్షనర్స్ భవన్‌లో రిటైర్డు ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలను విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించారు. సంఘం కోదాడ యూనిట్ అధ్యక్షుడు వి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సీతారామయ్య, వెంకటేశ్వరరావు, బొల్లు రాంబాబు, జగన్‌మోహన్‌రావు, వరప్రసాద్, భ్రమరాంబ, శోభ, నర్సయ్య, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టిన లారీ

నూతనకల్ : ప్రమాదవశాత్తు లారీ అదుపు తప్పి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టిన సంఘటన నూతనకల్ మండల పరిధిలోని ఎర్రపహాడ్ క్రాస్‌రోడ్డు సమీపంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ జె. సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా మల్లంపల్లి గ్రామం నుంచి ఏపీ 39 పీవై 5477 అను నంబర్ గల లారీ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలోని డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి మట్టితో వస్తోంది. ఈ క్రమంలో నూతనకల్ మండల పరిధిలోని ఎర్రపహాడ్ క్రాస్‌రోడ్డు సమీపంలోకి రాగానే లారీ అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొని ఫల్టీ కొట్టింది. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ నేల కూలింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదని ఎస్ఐ తెలిపారు.

రెండవ రోజూ కొనసాగిన బ్రహ్మోత్సవాలు

చివ్వెంల : మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామ శివారులోని గిరిదుర్గంలో శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు రెండవ రోజు వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా వేదపండితులు శ్రీమాన్ అరవిందచార్యులు, సుబ్రహ్మణ్యచార్యులు, శ్రీమాన్ క్రిష్ణమాచార్యులు మంత్రోచ్చరణతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వస్తివాచనం, విన్నపాలు, బాలభోగం, తీర్థ గోష్టి, నిత్యహోమం, శ్రీసుదర్శన నారసింహహోమం, స్వామి వారి కల్యాణం కనుల పండువగా జరిపారు. భక్తులకు ఎలాటి అసౌకర్యాలు కలుగకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చకిలం క్రిష్ణకుమార్, బందకవి క్రిష్ణమోహన్, ఆదుర్తి రామయ్య, మురళీ క్రిష్ణ, యలగబోయిన శ్రీరాములు, శంకరాచారి, నర్సయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.